# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం, 08 ఏప్రిల్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## రాజన్న కోడెలను పక్కదారి పట్టిస్తే ఉపేక్షించం



## కేరళం గడ్డపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు..



### ఇద్దరి మధ్య సీక్రెట్ డీల్..!!

**హైదరాబాద్, ఏప్రిల్ 07:** కేరళ ఎన్నికల ప్రచార పర్వంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. కేరళ సీఎం పినరయి విజయన్‌ను టార్గెట్ చేస్తూ, ఆయనకు ప్రధాని మోదీకి మధ్య ఉన్న చీకటి ఒప్పందాన్ని రేవంత్ రెడ్డి ఎండగట్టారు. ప్రముఖ వార్తా సంస్థ ఇాచీ×తో మాట్లాడుతూ సీఎం ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.కేరళ రాజకీయాల్లో ఇప్పుడొక కొత్త వేడి మొదలైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేరళ చేరుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, అక్కడి ఎల్డీఎఫ్ (ాణఖీ) ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ముఖ్యంగా పినరయి విజయన్, ప్రధాని నరేంద్ర మోదీల మధ్య ఉన్న అప్రకటిత బంధాన్ని ఆయన విశ్లేషించిన తీరు ఇప్పుడు జాతీయస్థాయిలో చర్చనీయాంశంగా మారింది.పినరయి విజయన్ పై ఉన్న అవినీతి ఆరోపణలను రేవంత్ రెడ్డి నేరుగా ప్రస్తావిం చారు. శబరిమల బంగారం చోరీ, బంగారం స్మగ్లింగ్ వంటి తీవ్రమైన కేసులు విజయన్‌పై ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. “దేశం కోసం ఆస్తులు, జీవితాలను త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని చిన్న చిన్న కేసులతో వేధిస్తున్న బీజేపీ ప్రభుత్వం.. విజయన్ జోలికి ఎందుకు వెళ్లడం లేదు? కేజ్రీవాల్ వంటి నేతలను ఈడీ కేసులతో అరెస్టు చేసిన కేం ద్రం,విజయన్‌ను ఎందుకు విడిచిపెట్టింది? దీనికి కారణం విజయన్ గాడ్‌ఫాదర్ నరేంద్ర మోదీ ఢిల్లీలో ఉండటమే” అని రేవంత్ ఆరోపిం చారు. దక్షిణాది రాష్ట్రాల్లో తన పట్టు పెంచుకో వాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి,రేవంత్ రెడ్డి ఒక ఫైర్ బ్రాండ్ నాయకుడిగా మారారు. కేరళలో లెఫ్ట్ మరియు కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ ఉన్న నేపథ్యం లో,బీజేపీ-లెఫ్ట్ ఒక్కటేనని రేవంత్ చేస్తున్న ప్రచారం ఓటర్లను ఆలోచింపజేసేలా ఉంది. ముఖ్యంగా తెలంగాణలో బీఆర్ఎస్‌ను ఓడించిన ఉత్సాహంతో ఉన్న రేవంత్, అదే ఫార్ములాను కేరళలో కూడా ప్రయోగిస్తున్నారు. “తెలం గాణలో మార్పు వచ్చింది.. ఇప్పుడు కేరళ వంతు” అంటూ రేవంత్ రెడ్డి ఇచ్చిన నినాదం ఆ రాష్ట్ర ఎన్నికల ముఖచిత్రాన్ని మారుస్తుందో లేదో చూడాలి. అవినీతి ఆరోపణలు, కేంద్ర సంస్థల దర్యాప్తుపై

మిగతా 5లో..

## ఎంప్లాయీస్ జేఏసీ పోరుబాట..



- సమస్యల పరిష్కారం కోసం ఐక్య కార్యాచరణ
- 17న మధ్యాహ్న భోజన సమయంలో నిరసనలు
- మే 5న ఉద్యోగ, ఉపాధ్యాయుల సామూహిక దీక్షలు
- అప్పటికీ దిగిరాకుంటే మే 5లో.. 14 తర్వాత మహాపోరు
- 206 సంఘాల టీ-ఎంప్లాయీస్ జేఏసీ నిర్ణయం
- జూన్ 2లోపు పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్

## దళిత, గిరిజన, బలహీన వర్గాల
# భూములపై గద్దలా వాలుతున్నారు

- సూర్యుడు చుట్టూ భూమి తిరిగినట్లు రేవంత్ ఆలోచనలన్నీ భూముల పైనే
- నాటి ఇందిరమ్మ పాలనలో భూములు ఇస్తే, నేడు లాక్కుంటున్నారు
- పచ్చటి పొలాల్లో పరిశ్రమలు పెడతామంటూ.. ఎందుకు రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారు
- ప్రధాన ప్రతిపక్షంగా మేము పరిగి రైతుల వద్దకు వెళ్తుంటే అడ్డుకోవడం అప్రజాస్వామికం
- అక్రమ అరెస్టులు, నిర్బంధాలపై మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజం



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:** పరిగి నియోజకవర్గంలో దళిత, గిరిజన బల హీన వర్గాల భూములను ప్రభుత్వం ఇండస్ట్రి యల్ పార్కుల పేరిట గుంజుకునే ప్రయత్నం చేస్తున్నది. రైతుల పక్షాన పోరాడటానికి బిఆర్ ఎస్ వెళ్తుంటే అరెస్టులు చేసి, నిర్బందాలకు గురి చేస్తున్నారు. ఎందుకు ఈ ప్రభుత్వం అం త భయపడుతున్నది. ప్రజాస్వామ్యం అనే ఏడో గ్యారెంటీ ఇస్తున్నాం, ప్రజలకు ప్రశ్నించే హక్కు కల్పిస్తం అన్నరు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బలహీన వర్గాల

మిగతా 5లో..



## బీఆర్ఎస్ నాయకుల అరెస్టులపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం

మిగతా 3లో..

## తెలంగాణా వైద్య, ఆరోగ్య రంగంలో భారీ నియామకాలు..

- ఇది చారిత్రక ఘట్టం అన్న మంత్రి
- భవిష్యత్ లోనూ నియామకాలు
- వైద్య ఆరోగ్య శాఖలో పెద్ద నియామకాల జాతర
- మెడికల్ ఎడ్యుకేషన్‌ను బలోపేతం చేసే నియామకాలు
- 1616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు నోటిఫికేషన్
- 692 పోస్టులు భర్తీపై మంత్రి దామోదర



రాజనర్సింహ

- నియామకాల ప్రక్రియపై మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, ఏప్రిల్ 07:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నాడు ఒక ముఖ్యమైన ఘట్టాన్ని ఆవిష్కరించారు వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సింహ. ప్రపంచ

మిగతా 5లో..

## ఫుట్‌పాత్ పై ఉన్న దుకాణాలను తొలగించిన మున్సిపల్ అధికారులు



## సీజ్ ఫైర్ దెబ్బకు కుప్పకూలిన ధరలు




- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని ప్రకటించిన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 07:** తరువాత ముడి చమురు ధరలు కుప్పకూలా యి. ఏకంగా 17 శాతం మేర పడిపోయాయి. ఒకే రోజు ఈ స్థాయిలో పతనం కావడం క్రూడాయిల్ చరిత్రలో ఇదే తొలిసారి. హార్ముజ్ జలసంధిని సురక్షితంగా తిరిగి తెరవాలనే షరతుతో కూడిన ఈ దౌత్యపరమైన పురోగతి ఈ ఏడాది ప్రారంభంలో ధరలను రికార్డు స్థాయికి పెంచిన వార్ ప్రీమియాన్ని గణనీయంగా తగ్గించింది. భారత్ లో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు స్థిరంగా కొనసాగాయి. చమురు మార్కెటింగ్ సంస్థలు సాధారణంగా అంతర్జాతీయ ధరల 15 రోజుల సగటు ఆధారంగా పంప్ ధరలను సర్దుబాటు చేస్తాయి. ఈ విధానం వల్ల అంతర్జాతీయ మార్కెట్లో వచ్చిన తక్షణ

మిగతా 5లో..

## ఇరాన్‌తో యుద్ధానికి మళ్లీ బ్రేక్ ఇచ్చిన ట్రంప్..

- రెండు వారాల పాటు కాల్పుల విరమణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 07:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణ యం తీసుకున్నారు. ఇరాన్‌పై అర్ధరాత్రి జరగా ల్సిన దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోషల్‌మీడియా వేదికగా ప్రకటించారు. రెండు వారాల పాటు కాల్పుల విరమణ అమల్లో ఉంటుందని తెలిపారు.పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైన్యాధ్యక్షుడు ఆసిమ్ మునీర్‌తో చర్చల అనంతరం ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌పై ఈ రాత్రి జరగాల్సిన దాడులను నిలిపి వేయాలని వారు చేసిన ప్రతిపాదనను పరిగణ నలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా చెప్పారు. హోర్ముజ్ జలసంధిని తక్షణమే తెరవా లన్న షరతుకు లోబడి రెండు వారాల గడువు ఇచ్చేందుకు, కాల్పుల విరమణకు అంగీకరిం చానని ట్రంప్ తెలిపారు. ఇరాన్ నుంచి 10 సూత్రాలతో ఒక ప్రతిపాదన అందిందని.. దా నిపై సానుకూలంగా చర్చలు కొనసాగుతు న్నా యని పేర్కొన్నారు. గతంలో ఉన్న వివాదాస్పద అంశాల్లో చాలా వాటిపై రెండు దేశాల మధ్య అంగీకారం కుదిరిందని తెలిపారు. ఈ రెండు వారాల వ్యవధిలో తుది ఒప్పందం కుదిరే అవకాశం ఉందని

మిగతా 5లో..

## జగిత్యాల మున్సిపల్ ఆఫీస్‌లో ఏసీబీ తనిఖీలు

- జగిత్యాలలో భూమాయ! కథనానికి స్పందన



మిగతా 4లో..

## ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు



సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:** యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుపై ఏపీ ఎంలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వా హకులు, బుక్ కీపర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళ వారం శిక్షణ ఇవ్వగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యం క్వింటాలుకు రూ.2,3 89, కామన్ రకానికి క్వింటాలుకు రూ.2,369 గా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని వివరించారు. ఐకేపీ ఆద్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేయనున్న 136 కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు వేయించాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. తూకం వేసే యంత్రాలు, తేమ శాతం చూపే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగ్స్ సరిపడా సమకూర్చుకోవాలని ఆదేశిం చారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు ఇతర వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. సంబంధిత ఏఈఓ ధృవీకరించిన తరువాత కొనుగోలు చేయాలని, కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించా లని ఆదేశించారు.

## హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం..



**హైదరాబాద్, ఏప్రిల్ 07:** తెలుగు రాష్ట్రాల్లో వరు సగా జరుగుతున్న అగ్ని ప్రమాదాలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలగ జేస్తు న్నాయి. హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ పరి ధిలోని బండ్లగూడలో ఉన్న సిద్ధి వినాయక క్లాత్ షోరూమ్‌లో మంగ ళవా రం ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అకస్మాత్తుగా మం టలు చెలరేగడంతో షోరూమ్ అంతటా వేగంగా వ్యాపించాయి. దుకా ణంలో నిల్వ ఉంచిన భారీ మొత్తంలో బట్టలు పూర్తిగా కాలి బూడిద య్యాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించి ఉండవచ్చని

మిగతా 5లో..

balagamtv100@gmail.com

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- మాదకద్రవ్యాలు,గంజాయి లాంటి పదార్థాలను కనిపెట్టే నార్కోటిక్ డాగ్స్ చే తనిఖీలు
- అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి
- సరైన పత్రాలు లేని 23ద్విచక్ర వాహనాలు,15 లీటర్ల మద్యం స్వాధీనం
- సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి





**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ గారి ఆదేశానుసారం మంగళవారం రోజున ఉదయం సిరిసిల్ల పట్టణంలోని సిక్ వాడలో డీఎస్పీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సరైన పత్రాలు,నంబర్ ప్లేట్లు లేని 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అలాగే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న బోయిని శ్రీనివాస్, బల్వీర్ సింగ్ చందర్ సింగ్‌లపై కేసులు నమోదు చేసి 14 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం (ావఅంవ శీట ావఎబతీటఎ) కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్ట డం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు.ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ గారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు శ్రీకాంత్,ఉపేందర్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసులు భద్రతపై మరింత దృష్టి





**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసులు భద్రతపై మరింత దృష్టి సారిస్తున్నారు. సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం భాగంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగింది.ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ఇదే సమయంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, పోలీస్-ప్రజల మధ్య నమ్మకాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంగా సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ... సుందరయ్య నగర్‌లో నిర్వహించిన ఈ తనిఖీలు ప్రజల భద్రత దృష్ట్యా కీలకమని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసులు భద్రతపై మరింత దృష్టి





**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసులు భద్రతపై మరింత దృష్టి సారిస్తున్నారు. సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం భాగంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగింది.ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ఇదే సమయంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, పోలీస్-ప్రజల మధ్య నమ్మకాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తున్నారు.ఈ సందర్భంగా సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ... సుందరయ్య నగర్‌లో నిర్వహించిన ఈ తనిఖీలు ప్రజల భద్రత దృష్ట్యా కీలకమని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు.

## విజయవంతంగా KCR కప్ క్రికెట్ టోర్నమెంట్‌కు



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు అందరూ 10-04-2026 నుండి 25-04-2026 వరకు జరిగే KCR కప్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుస కృష్ణ హరి, నాయకులు గుండారపు కృష్ణారెడ్డి, అందె సుభాష్, ఎలగం దుల నర్సింలు, మీసం రాజం కిషన్, మల్లారెడ్డి,ఆకుల మురలీమో హన్ గౌడ్ బందారపుబాల్రెడ్డి వెంకట్ రెడ్డి, రాము, సీత్యానాయక్, వెంకట నర్సింహరెడ్డి, హసన్ బాయ్, జబ్బార్, పర్శరాములు గౌడ్, నవజీవన్‌రెడ్డి రాజేందర్ అందె సురేష్, శ్రీకాంత్, మధు, దేవరాజు పాల్గొన్నారు. KCR కప్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించి యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిద్దాం! సిరిసిల్ల జిల్లా ప్లంబర్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దార్ల సందీప్ ని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్ యూనియన్ ప్రెసిడెంట్ రాజకుమార్, ప్రధాన కార్యదర్శి మాదాసు దేవరాజు, ఉపాధ్యక్షులు సలీం పాషా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టులపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

తమ భూమిని కాపాడుకోవాలని పోరాడుతున్న రైతులకు బాసటగా నిలిచేందుకు వెళ్తున్న మాజీ మంత్రి హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మరియు ఇతర నేతలను అక్రమంగా గృహనిర్బంధం చేయడం, అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణిం చారు. ప్రశ్నించే గొంతులను పోలీసుల బలం తో నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన మండిపడ్డారు. పరిగి నియోజక వర్గంలోని కాడ్లాపూర్, రాపో లు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుండి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు.అధికారంలోకి వచ్చిన నాటి నుండి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలీ పేదల భూముల పైన పడిందన్నారు.రైతు భరోసా, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా రైతులను అరిగోస పెడుతున్న ప్రభుత్వం, ఇప్పుడు పరిశ్రమల పేరుతో భూ సేకరణకు దిగడం దుర్మార్గమని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాని ఈ సర్కార్, భూములను దోచుకోవడంలో మాత్రం విపరీతమైన ఆసక్తి చూపిస్తోందని, కాంగ్రెస్ నేతలు దొంగల్లా ఊళ్లు పంచుకుంటున్నట్లు భూములను కబ్జా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్త కాదని, ఉద్యమ కాలం నుండే ఇవన్నీ ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబ డ్డామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు ఎవరూ భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రభుత్వం ఎంత అణచివేతకు పాల్పడినా, బాధితులకు అండగా ఉంటామన్నారు. అక్రమంగా నిర్బంధించిన నాయకులను వెంటనే విడుదల చేయాలని మరియు భూ సేకరణను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యుత్ సమస్యలు తీర్చడమే మా కర్తవ్యం సెస్ ఎఇ పృథ్వీధర్




**ఎల్లారెడ్డిపేట బలగం టీవీ, ఏప్రిల్ 7**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మంగళవారం ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని విద్యుత్ సమస్యలను సెస్ఎఇ బుర్ర పృథ్వీధర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ పి డిసిఎల్ ఎస్‌సిఈ బిక్షపతి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో సమస్యల పట్ల అవగాహన కల్పించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ స్తంభాలు లేనియెడల ఆ ప్రాంతంలోని వారు ఒక విద్యుత్ మీటర్ కు డబ్బులు కడితే అక్కడి వరకు విద్యుత్తు లైన్ ను సమకూరుస్తామన్నారు. ఈ డబ్బులు కట్టడం మీ సేవలో కట్టాలని అంతా ఆన్లైన్ విధానంలో ఉంటుందని అన్నారు. గ్రామంలో వోల్టేజి సమస్య తీర్చడానికి ఒక ట్రాన్స్ఫార్మర్ అవసరమని కొన్ని వార్డుల్లో విద్యుత్ స్తంభాలు అవసరమని నారాయణపూర్ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా బాటలో కార్యక్రమంలో భాగంగా. ఎస్ ఎస్ 15 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఆధునికరించారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్ మెన్ ప్రవీణ్ విద్యుత్ సిబ్బంది నాయకులు గోగుర్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





బోనాల ముత్యంరాజు అనే రైతుకి చెందిన, సుమారు 30వేల విలువ గల దూడ్డె పై , చిరుతపులి దాడి చేసి చంపడం జరిగింది. ఇట్టి సంఘటన చాలా దురదృష్ట కారం. పశుపోషణ పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న ఈ రైతుకి,ప్రభుత్వం తక్షణమే ఆదుకొని, నష్టపరిహారం అందించాలని కోరుతున్నాము. అదే విధంగా మన పరిసర ప్రాంత రైతులు, పశువుల కాపరులు, గొర్రెల కాపరులు జాగ్రత్తగా ఉండాలన్నారు.
**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**







రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ తిప్పాపూర్ గోశాల లో స్వామి వారికి సమర్పించిన కోడెలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు జిల్లా కలెక్టర్‌గరిమఆగ్రవాల్‌తో కలిసి రైతులకు పంపిణీ చేయడం జరిగింది.
**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**




సిరిసిల్ల జిల్లా ప్లంబర్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దార్ల సందీప్‌ని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్ యూనియన్ ప్రెసిడెంట్ రాజకుమార్, ప్రధాన కార్యదర్శి మాదాసు దేవరాజు, ఉపాధ్యక్షులు సలీం పాషా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.
**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

## హరీష్ రావు సహా నేతల అరెస్ట్‌పై ఆగ్రహం

### వెంటనే విడుదల చేయాలి: కంచర్ల రవి గౌడ్ డిమాండ్



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

రైతులను పరామర్శించడానికి వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు.రైతుల సమస్యలను తెలుసుకో వడానికి వెళ్తున్న నాయకులను అడ్డుకోవడం దారుణమని, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఇదేనా ఇంద్రమ్మ పాలన? ఇదేనా ప్రజా పాలన? అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతుల కష్టాలను వినడానికి వెళ్లే నాయకులను అడ్డుకోవడం ప్రభుత్వం రైతుల సమస్యలపై ఎంత నిర్లక్ష్యంగా ఉందో స్పష్టంగా చూపుతోందన్నారు.ప్రజల తరఫున మాట్లాడే నాయకులను అరెస్టులతో భయపెట్టాలని ప్రయత్నించడం ప్రజాస్వా మ్యానికి ప్రమాదకరమని ఆయన మండిపడ్డారు. వెంటనే హరీష్ రావు తో పాటు అరెస్టు చేసిన ఇతర నేతలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్ శ్రీనివాస్ శేఖర్ నవీన్ వంశీ ఎండి జుమీర్ రాజు నరేష్

# సిరిసిల్లలో మినీ జాబ్ మేళా

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో ఈ నెల 9న (గురువారం) మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి నీల రాఘవేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి అధికారి నీల రాఘవేందర్ మాట్లాడుతూ ప్రముఖ సంస్థలైన టమాకామ్ , శ్రీని అగ్రి ల్యాబ్స్ మరియు సమర్థనం దివ్యాంగుల సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.పదో తరగతి నుంచి డిగ్రీ, నర్సింగ్ చదివిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపికైన వారికి నెలకు రూ. 15 వేల నుంచి రూ. 20 వేల వరకు వేతనం ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు గురువారం ఉదయం 11 గంటలకు తమ ధృవపత్రాల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని,వివరాలకు 7989180001 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్‌కు ప్లంబర్ యూనియన్ ఘన సన్మానం



బలగం టీవీ, రాజన్నసిరిసిల్ల:రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్ యూనియన్ ప్రెసిడెంట్ రాజకుమార్, ప్రధాన కార్యదర్శి మాదాసు దేవరాజు, ఉపాధ్యక్షులు సలీం పాషా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే:




## డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత అన్నారు . మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా టుగెదర్ ఫర్ హెల్త్, స్టాండ్ విత్ సైన్స్ అనే నినాదంతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత మాట్లాడుతూ.. జిల్లాలో అమలవుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారం, వ్యాయామం నిత్యకృత్యం కావాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం విషయంలో ఎటు వంటి అశ్రద్ధ వహించకూడదని అన్నారు.వైద్య సేవలను సామాన్యులకు సైతం అందుబాటులో ఉంచడమేవైద్య శాఖ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో రాజ్‌కుమార్, వైద్యాధికారి సాహితి, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాపెల్లి శ్రీనివాస్..




బలగం టీవీ, వేములవాడ :టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాపెల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన నూతన కార్యవర్గం ఎన్నికల పోలింగులో రాపెల్లి శ్రీనివాస్ 16 ఓట్ల తేడాతో అమరగొండ కిషన్ పై ఘన విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా ఉల్లెందుల మల్లేశం ఆరు ఓట్ల తేడాతో కలీం పాషాపై గెలుపొందారు. కోశాధికారిగా గడీల ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా మదాం బాబు గెలుపొందారు. ఇదిలా ఉండగా, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడుగా కంకణాల సాయి శరత్ బాబు, కార్యవర్గ సభ్యులుగా కొక్కుల శ్రీనివాస్, ఎనగందుల నగేష్, ఖాజా నయీముద్దీన్, గొంగళ్ళ రవికుమార్, తూపుకారి శ్రీనివాస్, పోకల ఆంజనేయులు, సయ్యద్ హబీబ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని గెలుపొందారని ఎన్నికల అధికారి రేగుల దేవేందర్, సహాయ అధికారి పారువెల్ల శ్రీనివాస్ ప్రకటించారు.

# పేరుకు ప్రభుత్వ ఆసుపత్రి- పేదల పట్ల నిర్లక్ష్య వైఖరి

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లతోపాటు సంబంధిత సెక్యూరిటీ గార్డులు కూడా విపరీతమైన ధోరణితో రోగుల పట్ల సహనం కోల్పోయి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రిపూట అత్యవసర విభాగానికి వెళ్తే సంబంధిత డ్యూటీ డాక్టరు శ్రవణ్..'మీతో సోది ఏంది డిస్కస్ ఏందీ' అని అంటున్నారని,ఇష్టము రీతిగా వ్యవహరిస్తూ వచ్చిన రోగులకు బంధువుల పట్ల అసహనంతో నిర్లక్ష్యంతో సమా ధానం చెప్పడంతో బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పట్టణానికి చెందిన అల్వాల భాస్కర్ ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పై నుండి పడి కాలు విరిగి గాయాలవగా ఆసుపత్రికి తీసుకువచ్చిన సందర్భంలో అక్కడే ఉన్న డ్యూటీ డాక్టర్ సిబ్బంది సెక్యూరిటీ గార్డులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నోటికి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం రోగులకు మరియు బంధువులకు ఇబ్బంది కలుగుతుందని సంబంధిత పేషెంట్ కు సంబంధించిన ఆపరేషన్ గురించి అడిగితే రెండు నుంచి వారం రోజులు పట్టొచ్చు, ఎన్ని రోజులైనా ఆగవలసింది అనే రీతిగా మాట్లాడుతున్నారని సంబంధిత రోగి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రాజన్న కోడెలను పక్కదారి పట్టిస్తే ఊపేక్షించం

## -పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ

## -ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

బలగం టీవీ,వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల కోడెలను అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని, కోడెలను సంరక్షించి.. సాగు పనులకు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు .వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు మంగళవారం కోడెల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై రైతులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.ప్రభుత్వ విప్, కలెక్టర్ కు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి పత్రాలను అధికారులు తనిఖీ చేస్తుండగా, ప్రభుత్వ విప్, కలెక్టర్ పరిశీలించి.. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూపటేవేములవాడ రాజన్న సన్నిధిలో కోడె మొక్కులకు ఉన్న విశిష్టత దృష్ట్యా, వాటిని పొందిన రైతులు బాధ్యతగా పెంచుకోవాలని సూచించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు ఉచితంగా కోడెలను అందజేస్తున్నామని . పంపిణీ చేసిన కోడెలను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తారని, ఎవరైనా ఇతర అవసరాలకు వాడినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సుమారు రూ.150 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు సాగుతున్నాయని, అధునాతన సౌకర్యాలతో కొత్త గోశాల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.



## పారదర్శకంగా పంపిణీ: కలెక్టర్ గరిమ అగ్రవాల్

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 1.5 నుంచి 5 ఎకరాల లోపు భూమి గల చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే కోడెలను పంపిణీ చేస్తున్నమని అన్నారు . వ్యవసాయ, రెవెన్యూ, దేవాదాయ శాఖల పరిశీలన తర్వాతే లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని, కోడెల వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయడం వల్ల వాటిని పక్కదారి పట్టించే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఎండల దృష్ట్యా గోశాలలో 8 కూలర్లు ఏర్పాటు చేశామని, పశువైద్యాధికారులు నిరంతరం అందుబాటులో ఉండి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిటకే విద్యుత్ సేవలు

- "పొలం బాట"తో సమస్యల పరిష్కారం
- అవినీతి రహితంగా కొత్త కనెక్షన్లు:

## ఎస్ఈ బి. బిక్షపతి




బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల: విద్యుత్ అధికారులు నేరుగా పంట పొలాలకే వెళ్లి, రైతులతో మమేకమై వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడమే 'రైతు పొలం బాట' కార్యక్రమ ఉద్దేశమని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి అన్నారు . మంగళవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల టౌన్-2 సెక్షన్ పరిధిలోని పెద్దూరు గ్రామంలో ఎస్ఈ బిక్షపతి స్వయంగా సిబ్బందితో కలిసి పర్యటించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఈ బి. బిక్షపతి మాట్లాడుతూ ప్రమాదకరంగా ఉన్న లూజ్ లైన్లు, వంగిన స్తంభాలు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి తక్షణమే సరిచేస్తామని హామీ ఇచ్చారు.కొత్త విద్యుత్ కనెక్షన్ల మంజూరులో అవినీతికి తావులేకుండా ఏకీకృత సర్వీస్ లైన్ చార్జీల విధానాన్ని అమలు చేస్తున్నమని అన్నారు. కొత్త కనెక్షన్ల కోసం మీ-సేవ కేంద్రాల్లో లేదా టీజీఎన్పీడీసియల్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రజలకు సేవలను మరింత సులభతరం చేస్తూ.. కొత్త కనెక్షన్లు, పేరు మార్పు, బిల్లుల చెల్లింపు వంటి పనులను ఇప్పుడు అన్ని మీ-సేవ కేంద్రాల్లోనూ చేసుకోవచ్చని అన్నారు.సిరిసిల్లలోని పవర్ లూమ్స్ యజమానుల అభ్యర్థన మేరకు, క్యాటగిరి-XXX నుండి క్యాటగిరి-Xవా కిందకు బిల్లింగ్‌ను సవరించినమని, ఇప్పటికే 51 బిల్లులను సవరించి అందజేశామని అన్నారు .వినియోగదారులు విద్యుత్ లైన్ల వద్ద స్వయంగా మరమ్మతులు చేయకూడదని, ఏ చిన్న సమస్య ఉన్నా తక్షణమే అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు సొంత పిల్లల్లా వడ్డించాలి

- పరీక్షల సన్నద్ధతపై తొమ్మిదో తరగతి విద్యార్థులకు దిశానిర్దేశం..
- కలెక్టర్ గరిమ అగ్రవాల్



బలగం టీవీ, వేములవాడ : పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఎటు వంటి రాజీ పడకూడదని, సొంత ఇంట్లో పిల్లలకు వడ్డించినట్లే విద్యార్థులకు ఆహారాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వంటశాలలో ఆహార పదార్థాల నిల్వను పరిశీలించిన కలెక్టర్, మెనూ చార్ట్ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు.అనంతరం 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేకంగా ముచ్చటించారు. పరీక్షల కోసం ప్రత్యేక టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్టు చదవాలో ముందే నిర్ణయించుకోవాలని, కేవలం చదవడం మాత్రమే కాకుండా, వార్షిక పరీక్షల సమయాన్ని దృష్టిలో ఉంచుకుని సమాధానాలు రాయడం ప్రాక్టీస్ చేయాలని సూచించారు.ప్రస్తుతం సాధించే మార్కులే ఉన్నత తరగతులకు పునాది అని విద్యార్థులకు స్పష్టం చేశారు.విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చారన్నది ముఖ్యం కాదు, ఇష్టపడి చదివితేనే భవిష్యత్తు ఉంటుంది. ప్రతి ఒక్కరూ వివిధవృత్తుల్లో,ఉద్యోగాల్లోఉన్నత స్థానాల్లో స్థిరపడాలి అని ఆకాంక్షించారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్ కేసులో ముద్దాయికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

ఎల్లారెడ్డిపేట బలగం టీవీ, ఏప్రిల్ 7 మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 04.07.2022న నమోదు చేసిన ఒక అత్యంత సీరియస్ కేసులో నేడు కోర్టు తుది తీర్పు వెలువరించింది. మహిళపై జరిగిన అత్యాచారం కేసులో ముద్దాయి వంగూరు రామచంద్రయ్య ఏ రామచేంద్రికి గౌరవనీయ మహిళా కోర్టు విమెన్స్ కమ్ ×ం అదనపు జిల్లా ఉ సెషన్స్ కోర్టు, మహబూబ్‌నగర్ 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000/- జరిమానా విధించింది. ఈ కేసు భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 376(2)(1) ప్రకారం విచారణకు వచ్చింది. 04.07.2022న హేమాజిపూర్ గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు తన తల్లి సుమారు 60 సంవత్సరాలు, మానసిక అస్వస్థతతో బాధపడుతున్నది కనిపించకపోవడంతో వెతుకుతూ గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాల వద్దకు వెళ్లి చూడగా, ముద్దాయి ఆమెపై లైంగిక దాడి చేసినట్లు గుర్తించారు. వెంటనే బాధితురాలిని ఇంటికి తీసుకువచ్చి, అదే రోజు రాత్రి బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయడం జరిగింది. పోలీసులు వెంటనే స్పందించి దర్యాప్తు చేపట్టి ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది. ఈ కేసులో గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ మహ్మద్ అఫ్రోజ్ అక్తర్ గారు విచారణ జరిపి నేడు శిక్ష ఖరారు చేశారు.

దర్యాప్తు అధికారులు మరియు సిబ్బంది: జములప్ప, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ నాగార్జున గౌడ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, జడ్చర్ల రూరల్ సర్కిల్ ప్రస్తుతం SHO బి. బాలస్వామి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్, కోర్టు లైజన్ ఆఫీసర్, ప్రకాష్, హోమ్ గార్డ్,



డీఏఆర్ మహబూబ్‌నగర్, ఖదీర్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్, సీడీఓ, జడ్చర్ల రూరల్ సర్కిల్, ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేసి న్యాయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన పై అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ గారు అభినందించారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రంగి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.
బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల


# బార్యాభర్తల ఫ్యామిలీ కౌన్సెలింగ్

## -ప్రముఖ సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నంచందర్ పిలుపు

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో బద్దం ఎల్లారెడ్డి నగర్, సిరిసిల్లలో "మైండ్ కేర్ అవగాహన కార్యక్రమం" ప్రముఖ సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నంచందర్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మానసిక ఆరోగ్యంపై కార్మికుల్లో అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ పున్నంచందర్ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మారుతున్న జీవన విధానం, ఉద్యోగ ఒత్తిడులు, ఆర్థిక సమస్యలు, సమయాభావం, డిజిటల్ ప్రభావం వంటి కారణాల వల్ల కుటుంబ సంబంధాలలో విభేదాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తే చిన్న చిన్న అపార్థాలు, ఇరువురి మధ్య అహం వల్ల పెద్ద సమస్య లుగా మారుతున్నాయని అన్నారు.మనస్సు విప్పి మాట్లాడుకుంటే విభేదాలు పోయి అన్యోన్యత పెరిగి కుటుంబ బంధాలు బలపడుతాయని తెలిపారు. కుటుంబ వివాదాల పరిష్కారం కోసం మైండ్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు కార్మికులకు వివరిం చారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్ ద్వారా భార్యాభర్తల మధ్య పరస్పర కమ్యూనికేషన్ మెరుగుపడుతుందనీ, భావోద్వేగ నియంత్రణ పెరిగి కోపం, ఆవేశం తగ్గి సమస్యలను శాంతంగా పరిష్కరించే నైపుణ్యం అభివృద్ధి చెందుతుందనీ, కుటుంబంలో ప్రేమ, గౌరవం, నమ్మకం పెరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం చాలా కుటుంబాల్లో చిన్న చిన్న విషయాలకే పెద్ద గొడవలు జరుగుతున్నాయని, ఈ పరిస్థితుల్లో



మూడవ వ్యక్తి అయిన సైకాలజిస్ట్ మార్గదర్శకత్వం చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కుటుంబ సమస్యలను ఒంటరిగా భరించకుండా, నిపుణుల సలహా తీసుకోవడం ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని సూచించారు. మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతను వివరిస్తూ, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవాలనీ అన్నారు. మానసిక ప్రశాంతత ఉంటేనే కుటుంబ జీవితం సుఖంగా ఉంటుందనీ తెలిపారు.కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. థ్రిఫ్ట్, నేతన్న బీమా పథకాల్లో ప్రతి కార్మికుడు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయులు, మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది రాపెల్లి లత, బూర శ్రీమతి, కొండ ఉమ, కార్మికులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.రైతులు పండించిన మొక్కజొన్నను దళారులకు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు.
బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల

## హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం..

అనుమానిస్తున్నారు. మంటలు ఎగిసిపడటంతో సమీప ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. వెంటనే అప్రమత్తమైన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని పలు ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. గంటల పాటు శ్రమించి అగ్ని ప్రమాదాన్ని పూర్తిగా నియంత్రించారు. ఈ ఘటనలో కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా వేస్తున్నారు. అయితే అగ్నిప్రమాదం సమయంలో షోరూమ్‌లో ఉద్యోగులు లేదా కస్టమర్లు లేనందున పెద్ద ప్రమాదం తప్పింది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇక కొన్ని నెలల ముందే జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అభయ హనుమాన్ విగ్రహం నుంచి ప్రధాన రహదారి వరకు వరుసగా ఉన్న బొమ్మల దుకాణాలు మంటల్లో దగ్ధమయ్యాయి. అర్ధరాత్రి సుమారు 11 గంటల సమయంలో బొమ్మల దుకాణాల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ తర్వాత మంటలు వేగంగా వ్యాపించడంతో మొత్తం 32 బొమ్మల దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో కోట్లాది రూపాయల విలువైన సామగ్రి తగలబడిందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.

## ముగ్గురు మాజీ మంత్రుల అరెస్ట్..

శంషాబాద్ (పెద్దాపూర్ పోలీస్ స్టేషన్)కు తరలించారు. ఇక్కడ హరీశ్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని అమలు చేస్తామని చెప్పి నేడు ప్రతిపక్షాల మీద ఎదురుదాడి చేస్తూ అదే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని నిప్పులు చెరిగారు. 'ప్రజా సమస్యల గురించి మాట్లాడితే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు. ఇప్పుడు రైతులను కలిసేందుకు వెళ్తుంటే అరెస్టులు చేస్తున్నరు. గడీలు, బేడీలు, నిర్బంధాల పాలన సాగిస్తున్నరు' అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తున్నదని.. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హరీశ్ హితవుపలికారు. రెండు మూడు పంటలు పండే భూముల్లో పరిశ్రమలు పెట్టాలనుకోవడం దారుణమనిఆవేదన వ్యక్తంచేశారు. భూసేకరణ కోసం ఇచ్చిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అప్పటిదాకా రైతుల పక్షాన తమ పోరాటం ఆగదనిస్పష్టంచేశారు. రైతులకు ధైర్యం చెప్పడానికి వెళ్తుంటే గొంతు నొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'రేవంత్‌రెడ్డిని మించిన రావణాసురుడు ఎవరూ ఉండరు. పేదల ఇండ్లు కూల్చుతూ వికృతానందం పొందుతున్నడు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తా అని చెప్పి ప్రజలను నమ్మించి మోసం చేసిండు' అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## సీజ్ ఫైర్ దెబ్బకుకుప్పకూలిన ధరలు

మార్పులు దేశీయంగా ప్రతిబింబించడానికి సమయం పడుతుంది. కాల్పుల విరమణ ఒప్పందం ధృవీకరించబడిన వెంటనే అంతర్జాతీయ బెంచ్‌మార్క్‌లు 15 శాతం నుండి 20 శాతం వరకు పడిపోయాయి. గంటల వ్యవధిలోనే బ్యారెల్‌కు సుమారు 26 డాలర్లను కోల్పోయింది వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ లో క్రూడ్ ధర 94.85- 96.17 డాలర్ల మధ్య ఉండగా, దాదాపు 16-17 శాతం పతనం కనిపించింది. 100 డాలర్ల దిగువకు పడిపోయింది. బ్రెంట్ క్రూడ్ ధర కూడా 92.30 - 95.37 డాలర్ల మధ్య ట్రేడ్ అవుతోంది. ఇక్కడ దాదాపు 13-16 శాతం మేర క్షీణత నెలకొంది. అదే సమయంలో విక్రయాలు సైతం భారీగా జరిగాయి. ఇంట్రాడే పీక్-టు-ట్రాఫ్ 117.63 నుండి 91.05 డాలర్లకు పడిపోవడంతో 26 డాలర్లు తగ్గింది ఈ పరిణామాల మధ్య వివిధ నగరాల్లో పెట్రోల్ రేట్ల వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్ లో పెట్రోల్ ధర: లీటరుకు రూ. 107.46. ఢిల్లీలో పెట్రోల్ ధర: లీటరుకు రూ. 94.77 కోల్‌కతాలో పెట్రోల్ ధర: లీటరుకు రూ. 105.41, చెన్నైలో పెట్రోల్ ధర: లీటరుకు రూ.101.06 భువనేశ్వర్‌లో పెట్రోల్ ధర: లీటరుకు రూ.100.94 డీజిల్ ధరలు ఇవీ.. హైదరాబాద్ లో డీజిల్ ధర: లీటరుకు రూ. 95.70, ఢిల్లీలో డీజిల్ ధర: లీటరుకు రూ. 87.67 కోల్‌కతాలో డీజిల్ ధర: లీటరుకు రూ. 92.02 ముంబైలో డీజిల్ ధర: లీటరుకు రూ. 90.03 చెన్నైలో డీజిల్ ధర: లీటరుకు రూ. 92.61 భువనేశ్వర్‌లో డీజిల్ ధర: లీటరుకు రూ. 92.52. చెన్నైలో పెట్రోల్ ధర: లీటరుకు రూ.101.06 భువనేశ్వర్‌లో పెట్రోల్ ధర: లీటరుకు రూ.100.94 డీజిల్ ధరలు ఇవీ.. హైదరాబాద్ లో డీజిల్ ధర: లీటరుకు రూ. 95.70, ఢిల్లీలో డీజిల్ ధర: లీటరుకు రూ. 87.67 కోల్‌కతాలో డీజిల్ ధర: లీటరుకు రూ. 92.02 ముంబైలో డీజిల్ ధర: లీటరుకు రూ. 90.03 చెన్నైలో డీజిల్ ధర: లీటరుకు రూ. 92.61 భువనేశ్వర్‌లో డీజిల్ ధర: లీటరుకు రూ. 92.52.

## కేరళం గడ్డపై రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

ఆయన సంధించిన ప్రశ్నలు పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేశాయి. కేరళ ఓటర్లు ఎవరి వైపు నిలుస్తారో తెలియాలంటే ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.

## ఇరాన్‌తో యుద్ధానికి మళ్లీ బ్రేక్ ఇచ్చిన ట్రంప్..

ఆశాభావంవ్యక్తంచేశారు.మధ్యప్రాచరయంలోశాంతి స్థాపనకు ఇదికీల ముందడుగు కానుందన్నారు.దీర్ఘకాల సమస్యలకుపరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భూములపై గద్దలా వాలుతున్నారు

గొంతుకగా మాట్లాడుతుంటే ఎందుకు అడ్డుకుంటున్నారు. మా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని అరెస్టుచేసి గంటకో పోలీసు స్టేషన్ కు పంపుతున్నారు.ఎందుకు అంత భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.రైతుల గోస వినడానికి కళ్లాపూర్ దగ్గర మీటింగ్ పెట్టుకున్నం.ఉదయానే పోలీసులు వెళ్లి టెంటులు చింపి, రైతులను, మహిళలను అరెస్టు చేసారు. అక్కడికి వస్తే కేసులు పెడుతాం అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ప్రజలకు నిరసన తెలిపే హక్కు లేకుండా చేయడమేనా ప్రజాపాలన రేవంతు పరిస్థితి పిచ్చోడు చేతిలో రాయిలా అయిపోయింది ఎప్పుడు ఏం చేస్తడో తెల్వదు, ఎవరి మీద రాయి విసురుతడో తెల్వది మూసీ పేరిట అపార్టమెంట్లు కూల్చుతడు. హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చుతడు. యూనివర్సిటీ భూములు లాక్కుంటడు, వ్యవసాయ మార్కెట్ భూములు లాక్కుంటున్నడు, లగచర్ల లాంటిదే పరిగిలో చేస్తున్నరు.దళిత, బలహీన వర్గాల భూములను ఎందుకు లాక్కుంటున్నారు. దళిత, గిరిజన బలహీన వర్గాల భూముల మీద దండ యాత్ర చేస్తున్నడు రేవంత్ రెడ్డి, నాడు పట్టాలు ఇస్తామని చెప్పి, నేడు పట్టాలు లాక్కుంటున్నడు, రేవంతు రెడ్డి వచ్చిన రెండున్నరేండ్లలో 10వేల ఎకరాల దళితుల, ఎస్టీల భూములు లాక్కున్నడు, పరిశ్రమలు పెడతాం అని నోటిఫికేషన్లు ఇచ్చి ఇంక 40వేల ఎకరాల భూములు లాక్కుంటడట, ఎందుకు భూముల మీద దండ యాత్ర చేస్తున్నవు అని అడగడానికి వెళ్తున్నం ముఖ్యమంత్రి, స్పీకర్ ఉండి వికారాబాద్ జిల్లాకు శాపం అయ్యింది. అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు అయ్యింది. ఎస్సీ, ఎస్టీల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నరు. నువ్వు అడ్డుకోవాలని చూసినా మా పోరాటం ఆగదు బాజాప్త రైతుల వద్దకు వెళ్తం, వాళ్ల పోరాటానికి భాసటగా నిలుస్తం. సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతది అన్నట్లు, రేవంతు రెడ్డి ఆలోచనలు అన్ని భూమి చుట్టే తిరుగుతున్నయి. లగచర్ల అంటడు, హెచ్ సీ యూ అంటడు, హిల్ టీపీ అంటడు, నాదర్ గుల్ భూములు అంటడు, ఇవ్వాళ పరిగిలో భూములు లాక్కుంటడు, పాలన చేయిమంటే భూముల మీద పడ్డడు, నాటి ఇందిరమ్మ భూములు ఇస్తే, నేటి ఇందిరమ్మ పాలనలో పేదల భూములు లాక్కుంటున్నడు, ఎక్కడ అసైండ్ భూమి ఉంటే అక్కడ గద్దల్లా వాలుతున్నారు. తుమ్మల గారు నేను చెప్పిందే చెప్పారు., కేసీఆర్ గారి ఆలోచనలతో ఫౌండేషన్ వేసింది మేము, నిధులు ఇచ్చింది మేము రెడీగా ఉన్న భూములను ఇండస్ట్రీలకు ఇస్తం, పక్కన పంచాయతీలో ఉన్న దిల్ భూములను మార్కెట్ యార్డుకు ఇస్తం అంటడు 11 ఏళ్లుగా హైకోర్టులో కేసు క్లియర్ కాలేదు, మీరు రైతు పక్షపాతి అయితే ఇక్కడే టెండర్ పిలిచి అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మించండి, చిల్లర కార్యక్రమాలు మానండి భూముల వెంట పడకండి, 22ఏ నిషేధిత జాబితా రివ్యూ చేసి తక్షణమే ఎత్తివేయా లని డిమాండ్ చేస్తున్నాం.ఇండస్ట్రియల్ నోటిఫికేషన్ ఉపసహించుకొని పరిగి రైతులకు భూములు తిరిగిఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నాంఅప్పటిదాకామాపోరాటంఆగదని హెచ్చరిస్తున్నాం.

## వైద్య, ఆరోగ్య రంగంలో నియామకాలు..

ఆరోగ్య దినోత్సవం నాడు తెలంగాణా వైద్య ఆరోగ్య రంగంలో నియామకాలను చేపట్టటం చాలా సంతోషం అని ఆయన పేర్కొన్నారు.. ఇది మనం వైద్య ఆరోగ్య రంగానికి ఇచ్చే ప్రాధాన్యతకు తార్కాణం అన్నారు. డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ (టీవీవీపీ) పరిధిలో 692 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (స్పెషలిస్ట్) పోస్టులు భర్తీ చెయ్యటం ఒక గొప్ప ముందడుగుగా ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా వైద్య సేవల విషయంలో వెనక్కు తగ్గటం లేదని ఆయన చెప్పారు. నేటి నియామకాల ప్రక్రియ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వేసిన ముందడుగుగా ఆయన అభివర్ణించారు. అనస్తేషియా విభాగంలో - 226, గైనకాలజీ - 247, పీడి యాట్రిక్స్ - 219, మొత్తం - 692 పోస్టులు భర్తీ చేయటం, వీరికి నియామక పత్రాలను అందించటం నిజంగా గర్వించాల్సిన సందర్భం అన్నారు.ఎంపికైన డాక్టర్లకు నియామక పత్రాలు అందించారు.ఇది యువ వైద్యుల బాధ్యతాయుతమైన సేవా మార్గానికి ఆరంభం అని ఆయన పేర్కొన్నారు.

# కోహెడ మెడపై కేరళ కత్తి!..

- ప్రైవేట్ కంపెనీ కోసం పండ్ల మార్కెట్‌ను బలిపెడుతున్న ప్రభుత్వం
- మార్కెట్‌కు బీఆర్ఎస్ ఊపిరి.. కాంగ్రెస్ ఉరి



హైదరాబాద్, ఏప్రిల్ 07: కేరళ ఎన్నికలకు మూటల కోసం కోహెడ మార్కెట్‌ను బలిపెట్టారా? ఎన్నికలకు నిధులు సమకూర్చినందుకు బదులుగా కోహెడ మార్కెట్ స్థలాన్ని ఓ ప్రైవేట్ కంపెనీకి ధారాదత్తం చేసే కుట్ర జరుగుతున్నదా? విలువైన, ఎలాంటి వివాదాలు లేని స్థలాన్ని ఫుడ్ ప్రాసెసింగ్ పేరుతో కంపెనీకి కట్టబెట్టి.. కేసులు, విభజన వివాదాలు, కొండలు, రాళ్లు ఉన్న స్థలాన్ని మార్కెట్‌కు కేటాయించారా? కోహెడ పండ్ల మార్కెట్‌కు కేటాయించిన స్థలాన్ని రద్దు చేయడంపై తలెత్తుతున్న ప్రశ్నలివి! వీటికి ప్రభుత్వ వర్గాల నుంచి 'అవును' అనే సమాధానమే వస్తున్నది.ఒకవేళ ఇవి అబద్ధాలయితే మార్కెట్‌కు పాత స్థలాన్ని రద్దు చేసి కొత్త స్థలాన్ని కేటాయించడానికి బదులుగా, కొత్త స్థలాన్నే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు ఎందుకు ఇవ్వలేదు? మార్కెట్‌కు స్థలం కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకొని రెండు నెలలైనా ఇప్పటివరకు అధికారిక ఉత్తర్వులు ఎందుకు జారీ చేయలేదు? ఇప్పటికే డీపీఆర్ సిద్ధమైనా ఎందుకు పనులు ప్రారంభించలేదు? ఆ భూములు కోర్టు కేసులు, వివాదాల్లో ఉన్నాయనే విషయం ప్రభుత్వానికి ముందే తెలుసా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నా యి. వీటిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా కనిపించడం లేదు. రైతులకు ఉపయోగపడే స్థలాన్ని ప్రభుత్వంలోని ముఖ్యనేత తన గాడ్‌ఫాదర్ అనుయా యులకు కట్టబెట్టేందుకు పావులు కదిపినట్టుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీని వెనుక ఆరు నెలల నుంచి కుట్ర జరుగుతున్నట్టు తెలిసింది.బీఆర్ఎస్ ప్రభుత్వం కోహెడలో 199.128 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. మార్కెట్ నిర్మాణం కోసం రూ.వెయ్యి కోట్లతో డీపీఆర్ సిద్ధం చేయడంతో పాటు రూ.350 కోట్లు మంజూరు చేసింది. రూ.5 కోట్లు వెచ్చించి ఆ భూమిని చదును చేయించింది. రెండేండ్లుగా మార్కెట్ నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పడేసింది. ఆ భూమిని టీజీఐఐసీకి కేటాయిస్తూ ఫిబ్రవరి 23న క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నది. బదులుగా మరో చోట భూమి కేటాయించింది. పాత స్థలం దాదాపు 200 ఎకరాలు కాగా, కొత్తగా 239 ఎకరాలు కేటాయించడం, పాత భూమితో పోల్చితే కొత్త భూమి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుకు అందుబాటులో ఉండటంతో ప్రభుత్వం మంచి భూమిని కేటాయించిందని అనుకున్నారు.కానీ ఇక్కడే కుట్ర దాగి ఉన్నదనే విమర్శలున్నాయి. ప్రభు త్వం కేటాయించిన 169/1 సర్వేనంబర్‌లోని 239 ఎకరాల భూమి హౌసింగ్‌బోర్డుకు చెందినదని, అంతకు ముందు దిల్ భూమి అని అధికారు లు చెప్తున్నారు. ఈ భూములపై సుప్రీంకోర్టు వరకు కేసులున్నాయి. దిల్, హౌసింగ్ భూములపై ఏపీ, తెలంగాణ పంచాయితీ కూడా ఉన్నది. ఈ భూములు విభజన చట్టంలో భాగంగా 9వ షెడ్యూల్‌లో పెట్టారు. ఈ భూము లు ఎవరికీ ఇవ్వకూడదు, దేనికీ కేటాయించకూడదు. వీటన్నింటినీ పక్కనపెట్టిన ప్రభు త్వం, వివాదాల్లో ఉన్న భూమిని మార్కెట్‌కు కేటాయించింది. దీనికితోడు ప్రస్తుత భూమిలో గుట్టలు, పెద్ద పెద్ద బండరాళ్లున్నాయి. వీటిని చదును చేయడానికే రూ.15-20 కోట్లు అవసరమవుతాయనే అంచనాలున్నాయి. అనుకూలంగా ఉన్న భూమిని లాక్కొని కోర్టు కేసులు, కొండలున్న భూమిని మార్కెట్‌కు కేటాయించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## సిరిసిల్ల దవాఖానలో మరో వివాదం

- డయాలసిస్ రోగి కుటుంబ సభ్యులపై సిబ్బంది దాడి?
- ఆర్ఎంవోతోపాటు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 7 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన దవాఖానలో మరో వివాదం చోటుచేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేటకు చెందిన నమిలికొండ దేవరాజు కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఐదు వారాలుగా సిరిసిల్ల ప్రభుత్వ దవాఖానలోని డయాలసిస్ సెంటర్‌లో దేవరాజుకు చికిత్స అందిస్తున్నారు. సోమవారం రాత్రి దేవరాజు అస్వస్థతకు గురికాగా, కుటుంబసభ్యులు దవాఖానకు తీసుకువచ్చారు. డయాలసిస్ సెంటర్‌లో పేరు నమోదు చేసుకునే క్రమంలో సిబ్బంది, కుటుంబసభ్యులకు మధ్య వాగ్వాదం జరిగింది. దేవరాజు కొడుకు శివకుమార్, భార్య రాజేశ్వరి దేవరాజుకు చికిత్స అందించాలని ప్రాధేయపడినప్పటికీ పట్టించుకోకుండా సిబ్బంది వాగ్వాదానికి దిగారు. శివకుమార్‌తో పాటు రాజేశ్వరిపై ఇష్టానుసారంగా బూతులు తిడుతూ దాడికి దిగారు. దీంతో వారు మంగళవారం ఉదయం దవాఖాన ఆర్ఎంవోతో పాటు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై దాడి చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఆర్ఎంవోను వివరణ కోరగా డయాలసిస్ సెంటర్ ప్రైవేట్ సంస్థ నిర్వహణలో ఉన్నదని తెలిపారు.

## మక్కలకు గిట్టుబాటు ధర కల్పించాలి

- ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు



మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 7 : మక్కలకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లాలో 14 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా మానుకోట, కేసముద్రంలోనే మక్కలను కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. మానుకోటలో లక్షా 95వేల క్వింటాళ్లను వ్యాపారులు కొనుగోలు చేస్తే, మార్క్‌ఫెడ్ ద్వారా 195 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారని వివరించారు. మార్కెట్‌లో మక్కలు అమ్మడానికి రైతులు వారం రోజుల వరకు పడిగాపులు ఉండాల్సి వస్తున్నదని తెలిపారు. ఎకరానికి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తే అధికారులు మాత్రం 26 క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. అనంతరం కలెక్టర్ స్నేహాశబరీష్‌ను కలిసి మక్క రైతుల సమస్యలపై వివరించి, మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు.

## 'సెస్'ను కాపాడుకునేందుకు కోర్టుకు!

- లైసెన్స్ రెన్యువల్ కోసం హైకోర్టుకు పాలకవర్గం
- నోటీసులు ఇవ్వకుండా ఎన్‌పీడీసీఎల్ అధికారులు ఎలా వస్తారు?: న్యాయమూర్తి
- కౌంటర్ దాఖలుకు ప్రభుత్వానికి ఆదేశాలు.. 15కు కేసు వాయిదా



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 7 : సిరిసిల్ల సహకార విద్యుత్తు సరఫరా సంస్థ (సెస్)ను కాపాడుకునేందుకు పాలకవర్గం హైకోర్టును ఆశ్రయించింది. ఈ సంస్థ 56 ఏండ్లుగా సేవలందిస్తున్నదని, 2025 డిసెంబర్‌లోనే తాము తెలంగాణ విద్యుత్తు నియంత్రణ మండలికి సెస్ లైసెన్స్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నామని, మార్చి 31 2026 లోపు రెన్యువల్ చేయాల్సి ఉన్నా చేయలేదని పాలక వర్గం పేర్కొన్నది. తమకు సమాచారం ఇవ్వకుండా ఏప్రిల్ 1న టీజీఎన్‌పీడీసీఎల్, టీజీఈఆర్సీ అధికారులు సెస్‌ను ఆధీనంలోకి తీసుకున్నట్టు పాలకవర్గం హైకోర్టును ఆశ్రయించారు. మంగళవారం హైకోర్టులో వాదనలు జరిగాయి. జస్టిస్ రేణుక ఎదుట సెస్ తరఫున మాజీ అడిషనల్ అడ్వొకేట్ జనరల్ రాంచందర్‌రావు, న్యాయవాదులు వాదనలు వినిపించారు. లైసెన్స్‌లు ఇవ్వాలని కోర్టు డైరెక్షన్ ఇవ్వదని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అధికారులు ఎలా వస్తారని? ప్రశ్నించారు. కేసును 2వారాలకు వాయిదా వేస్తామని జస్టిస్ చెప్పగా, పరిస్థితి దృష్ట్యా వారం రోజులే వాయిదా వేయాలని సెస్ తరఫున న్యాయవాది కోరారు. లైసెన్స్ రెన్యువల్‌కు ఎందుకు సిఫారసు చేయలేదో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. విచారణ 15కు వాయిదా వేశారు.

## అపరిష్కృతంగా రైల్వే ప్రాజెక్టులు: సీఎస్



హైదరాబాద్, ఏప్రిల్ 07: రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని త్వరగా పరిష్కరించడానికి కావాల్సిన పనులు పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు వికాస్‌రాజ్, జయేష్‌రంజన్, నవీన్‌మిట్టల్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డితో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన అండర్ బ్రిడ్జీలు, అప్రోచ్‌రోడ్ల నిర్మాణాలు, రోడ్ల విస్తరణ, చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రజా రవాణా కనెక్టివిటీ మెరుగు వంటి మొత్తం 21 అంశాలపై సీఎస్ సమీక్షించారు. రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్, జలమండలి, రెవెన్యూ, విద్యుత్, రోడ్డు భవనాల శాఖ అధికారులతో సంయుక్త తనిఖీలు నిర్వహించి సూచనలు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు

# బీసీ మహిళలకు 50% సబ్ కోటా కేటాయించాలి



- 33% మహిళా రిజర్వేషన్లలో 16.5% బీసీ మహిళలకు ఇవ్వాలి : శ్రీనివాస్‌గౌడ్
- కాచిగూడలో బీసీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 07: మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా ఇవ్వాలని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ కాచిగూడలోని హోటల్ అభినందన్ గ్రౌండ్‌లో మంగళవారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎంపీ వీ హనుమంత రావు, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ల బిల్లులోని 33% కోటాలో 50% బీసీ మహిళలకు, అంటే మొత్తం సీట్లలో సుమారు 16.5% సబ్ కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. సబ్ కోటా అమలు చేయకపోతే అగ్రవర్ణ మహిళలు మాత్రమే లాభపడి, బీసీ మహిళలు మరింత వెనుకబడిపోయే ప్రమాదం ఉన్నదని వాపోయారు. తెలంగాణలో బీసీలు జనాభాలో సుమారు 50-52% ఉన్నా చట్టసభల్లో బీసీ మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉన్నదని, మహిళా రిజర్వేషన్ల బిల్లు అమలైనప్పుడు బీసీ మహిళలకు న్యాయమైన వాటా దక్కాలంటే సబ్ కోటా తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని, జనగణనలో ఎస్సీ, ఎస్టీల కుటుంబాల మాదిరిగానే బీసీ కుటుంబాలను కూడా లెక్కించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కుల్కచర్ల శ్రీనివాస్, కురుమ శ్యామ్, విక్రమ్ గౌడ్, మహేశ్ యాదవ్, గణేశాచారి పాల్గొన్నారు.

## మహిళలు వనజను ఆదర్శంగా తీసుకోవాలి : సీతక్క



హైదరాబాద్, ఏప్రిల్ 07:గ్రామీణ ప్రాంతానికి చెందిన పెద్దబుడి వనజను ఆదర్శంగా తీసుకుని మహిళలు వ్యాపార రంగంలో రాణిం చాలని స్త్రీ శిశు సంక్షేమ, పంచా యతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచిం చారు. ఈ ఎ ే ం ం ్ క ్ ం మంగళవారం ఆమె ఒక ప్రక టన విడుదల చేశారు. వ ం వి ా ళ ్ ల ం ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని కోరారు. వనజ ఇంజినీరింగ్ చదివి నిర్మాణ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకుని వ్యాపారవేత్తగా ఎదిగిందని ప్రశంసించారు. తద్వారా ఆమె నెలకు రూ.లక్ష సంపాదిస్తూ మహిళా సాధికారతకు ఉదాహరణగా నిలిచిందని కొనియాడారు. సెర్ప్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వనజ.. డీఆర్డీఓ ఉమాదేవి సహకారంతో సెంట్రింగ్ వ్యాపారంలో రాణిస్తున్నట్టు తెలిపారు.

balagamtv100@gmail.com

# దుర్గామాత పండుగ ఆహ్వాన పత్రిక అందజేసిన ఉత్సవ కమిటీ



హైదరాబాద్,ఏప్రిల్07: బెజ్జరబోయిన అరవింద్ తరిగొప్పుల మండల కేంద్రంలో ఈ నెల 25,26 వ తేదీల్లో తరిగొప్పుల మండల కేంద్రం లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే దుర్గమ్మ పండుగ 2వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనీ గ్రామ దేవతల ఆశీర్వా దం అందుకోవాలని కోరుతూ మండల అధికారులైన ఎమ్మార్వో మోసిన్ , ఎస్ఐ శ్రీదేవి, సర్పంచ్ అర్జుల జ్యోతి మధు సూదన్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలక వర్గానికి ఉత్సవ కమిటీ తరుపున ఆహ్వానించారు తరిగొప్పుల మం డల కేంద్రంలో గ్రామ దుర్గమ్మ పండుగ తేదీలు 25-4-2026 నాడు, బొడ్రాయికి నీళ్లు పోయుట,శనివారం బోనాలు సమర్పించుట, 26-4-2026 ఆదివారం రోజున గావు పట్టుట దుర్గమ్మ లగ్నం,పండుగ గ్రామ పెద్దలు, పూజారులు నిర్ణయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ, చైర్మన్ తాళ్లపల్లి పోచయ్య , వైస్ చైర్మన్ ఆవుల కనకయ్య, కోశాధికారి నిత్యానందం, సభ్యులు, సుల్తాన్ యాదగిరి, పింగిల్ ఇంద్రారెడ్డి, పండుగ కనకయ్య, మూడవత్ గణేష్, మెరుగోజు రామాచారి, సుంకరి రవి, నడిగోటు వెంకటస్వామి, కల్వ రాజు, పరుమని కొమురయ్య, ఏదునూరి ఎల్లయ్య, మధుర బోయిన కనకయ్య , సర్పంచ్ అర్జులజ్యోతి మదు సూదన్ రెడ్డి,ఉప సర్పంచ్ చిలువేరు మహేందర్ ముదిరాజ్, మాజీ ఎంపీ టీసీలు జూమ్లాల్ నాయక్,చిలువేరు లింగం, మూడవత్ అనితా గణేష్,గ్రామస్థులు, పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన అసోసియేట్ డీన్.. ఎరువులు, విత్తనాల లైసెన్స్‌కు లక్ష లంచం డిమాండ్

## రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత.. అగ్రి వర్సిటీలో కలకలం




- గోవర్ధన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఏసీబీ

హైదరాబాద్,ఏప్రిల్07:రాజేంద్రనగర్‌లోని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళ వారం ఏసీబీ దాడులు చేసింది. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ మంతటి గోవర్ధన్ లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వ్యవసాయశాఖలో పనులు చేయించేందుకు తనకార్యాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకు న్నారు.ఎరువులు, విత్తనాల లైసెన్స్ మంజూరు చేయిస్తానని లంచం డిమాండ్ చేశాడని, ఇప్పటికే రూ.25 వేలు తీసుకున్న ఆయన.. మంగళవారం మరో రూ.లక్ష తీసుకుంటుండగా పట్టుకున్నట్టు అధికారులు వెల్లడించారు. అనంతరం ఎల్‌బీనగర్‌లోని ఆయన నివాసంలో ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ సమక్షంలో సోదాలు నిర్వహించారు. గోవర్ధన్‌ను అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి ఆ తర్వాత రిమాండ్‌కు తరలించినట్టు ఏసీబీ అధికారులు వెల్లడించారు.తెలంగాణ పర్యాటకం

## సింగూర్ నీటి విడుదలకు హెచ్ఆర్సీ ఆదేశాలు



- ఫలించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి కృషి

మెదక్,ఏప్రిల్ 7 : సింగూర్ ప్రాజెక్టు నుంచి ఘన్‌పూర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేసి పంటలు కాపాడాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ నీటి విడుదలకు ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 7.39 టీఎంసీల నీటి నిల్వ ఉన్నదని, పంటలు కాపాడేందుకు ఘనపూర్ ఆనకట్టకు 0.30 టీఎంసీల నీటిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్ మెట్రోపాలిటన్ వాటర్ సైప్లై, సీవరేజ్ బోర్డు హైదరాబాద్, సంగారెడ్డి కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేశారు. సింగూరు ప్రాజెక్టు నుంచి ఇప్పుటి వరకు 0.90 టీఎంసీల నీటిని మూడు విడతల్లో విడుదల చేశారని, మరో 0.30 టీఎంసీల నీటిని వెంటనే విడుదల చేస్తే వరి పంట దక్కుతుందని పద్మాదేవేందర్‌రెడ్డి రైతులతో కలిసి హెచ్ఆర్సీ చైర్మన్ కలిసి కోరారు. స్పందించిన మానవ హక్కుల కమిషన్ చైర్మన్ నీటి విడుదలకు ఆదేశాలివ్వడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## జగిత్యాల మున్సిపల్ ఆఫీస్‌లో ఏసీబీ తనిఖీలు

- జగిత్యాలలో భూమాయ! కథనానికి స్పందన



జగిత్యాల, ఏప్రిల్ 7 : జగిత్యాలలో తప్పుడు రిజిస్ట్రేషన్‌పై ఈ నెల 4న 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'జగిత్యాలలో భూమాయ!' శీర్షికన ప్రచురించిన కథనం సంచలనం రేపింది. తప్పుడు అసెస్‌మెంట్, ఇంటి నంబర్లతో భూమి రిజిస్ట్రేషన్‌ను వెలుగులోకి తేవడం రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశమైంది. దీంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు జగిత్యాల మున్సిపాలిటీలో మంగళవారం సోదా లు చేపట్టారు. అధికారులు, సిబ్బంది నుంచి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని, 14 విభాగాల్లో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద లావాదేవీలు ఉన్న రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనంలోని ప్రధాన బాధితుడైన కోరెపు గంగారం కొడుకు రాజ్‌కుమార్‌ను పిలిపించి వివరాలు సేకరించారు.

# కర్రెగుట్టలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

- మావోయిస్టుల రహిత ప్రాంతంగా కర్రెగుట్టలు
- తెలంగాణ డిజిపి బి.శివధర్ రెడ్డి





హైదరాబాద్, ఏప్రిల్ 07:
ములుగు జిల్లాలో ఉన్న కర్రగుట్టలను పర్యాటక ప్రాంతంగా అభి వృద్ధి చేస్తామని తెలంగాణ డిజిపి బి.శశిధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ములుగు జిల్లాలో పర్యటించిన డిజిపి శశిధర్ రెడ్డి పాముసూరు వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి గిరిజన ప్రాంతాల ప్రగతికి బాటలు వేశారు.ఈ సంద ర్భంగా డిజిపి మాట్లాడుతూ కర్రేగుట్టల ప్రాంతం మావోయిస్టుల రైతు ప్రాంతంగా అవతరించిందని,ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా గుత్తికోయ ప్రజలకు అండగా ఉంటూ వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తాయని భరోసా ఇచ్చారు.అందులో భాగంగానే పాముసూరుకు చెందిన ఏడు కుటుంబాల ఉమ్మడి ఉపాధి కోసం ఒక ఆటోను,ఒక ద్విచక్ర వాహనాన్ని అందజేయడంతో పాటు వారికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అటవీ సంపద, ప్రకృతి అందాలతో అలరారుతున్న కర్రేగుట్టలను పర్యాటక కేం ద్రం గా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు చేస్తున్నామని,ఇక్కడికి వచ్చే పర్యాటకులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించే లక్ష్యంతో పోలీస్ ఔట్‌పోస్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.పాలనలో పారదర్శకత,వేగవంతమైన అభివృద్ధి కోసం అటవీ,రెవెన్యూ, సీఆర్పీఎఫ్ మరియు పోలీస్ శాఖల మధ్య మెరుగైన సమన్వ యాన్ని పెంచేందుకు ఒక ప్రత్యేక సమన్వయ కేంద్రాన్ని కూడా ఆయన ప్రారంభించారు. మారుమూల ప్రాంతాల్లో జవాన్లు అం దిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా కర్రెగుట్టలు వంటి కొండ ప్రాంతాల్లో వ్యూహాత్మక పట్టు సాధించడానికి, మావోయిస్టు రహిత ప్రాంతంగా కొనసాగించడానికి రాష్ట్ర పోలీస్, సీఆర్‌పీఎఫ్ బలగాల మధ్య నిరంతర సమన్వయం అవసరమని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక భద్రతను పటిష్టం చేయడమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.అటవీ విస్తరణలో మహిళలను భాగస్వాములను చేయడం ద్వారా వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కెకాన్,పీసీసీఎఫ్ సువర్ణ, గ్రేహౌండ్స్ అడిషనల్ డిజిపి అనిల్ కుమార్,ఎస్ఐబి ఐ జి పి సుమతి, సిఆర్పీఎఫ్ ఐజీ విక్రమ్, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్ పై ఉన్న దుకాణాలను తొలగించిన మున్సిపల్ అధికారులు





హైదరాబాద్, ఏప్రిల్ 07: నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని నిజాంపేట్ గ్రామంలో గోక రాజు కాలేజీ రోడ్డు నుండి భవ్యస్ వరకు ప్రధాన రహదారి ఫుట్పాత్ లపై వెలిసిన పలు వ్యాపార సముదాయాలను ఫుట్ పాత్ లను ఆక్రమించి కట్టిన మెట్లు, రీలింగ్ లను మంగ ళవారం జి హెచ్ ఎం సీ అధికారులు జేసీబీ తో కూల్చివే శారు. నగరానికి బతుకు తెరు వుకోసం వచ్చిన పేదలు రోడ్డు ప్రక్కన ఉండే స్థానిక యజ మానులను అడిగి బడ్డీకోట్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్, టీ కొట్లు,పండ్ల దుకాణాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ఆకస్మికంగా జరిగిన ఈ కూల్చివే తలతో వారికి బతుకుదె రువు లేకుండా పోయిందని వాపోతు న్నారు. అయితే స్థానిక ఇళ్ల యజమానులు మాదేం పోయిం దిలే ఫుట్ పాత్ మీద పెట్టుకున్నాడు అని వదలకుండా ఈ దుకాణదారుల వద్ద నుండి వ్యాపార స్థాయిని బట్టి రోజుకు 500 ల నుండి 1500 వరకు వసూలు చేస్తున్నారని మరో వా దన వినిపిస్తుంది. రోడ్డు ప్రక్కన ఫుట్ పాత్ లపై వెలసిన ఈ దుకాణాల వల్ల వీరి వద్దకు వచ్చే కొనుగోలుదారుల వాహ నాల రద్దీతో ట్రాఫిక్ జామ్ ఇతరత్రా ప్రమాదాలు జరుగు తున్నట్లు పిర్యాదులు వ స్తున్నాయనిసిబ్బంది వాదన.

ఏది ఏమైనా బతుకుదెరువుకోసం వచ్చిన పేదల అవసరాన్ని సొమ్ము చేసుకున్న ఇళ్ల యజమా నులు, లక్షలు రూపాయలు పెట్టి చేయించుకున్న డబ్బాలు ఇతర సామాగ్రి ని జేసీబీ తో కూల్చిన అధికారులు వీరికి న్యాయం చేయాలని సామజిక వేత్తలు కోరుతున్నారు.

# కాగజ్‌నగర్‌లో రోడ్డు విస్తరణ పనుల్లో ఉద్రిక్తత

- సిర్పూర్ పేపర్ మిల్లు ప్రహరీ కూల్చివేత
- అడ్డుకునేందుకు యత్నించిన జీఎం, సిబ్బంది
- స్థానికుల్లో ఆగ్రహం పెల్లుబుకడంతో వెనుదిరిగిన మిల్లు ఉద్యోగులు



కాగజ్‌నగర్, ఏప్రిల్ 7: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంతో ఉద్రిక్తత నెలకొన్నది. మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా కాగజ్‌నగర్ మున్సిపల్ అధికారులు మంగళవారం సాయంత్రంగా ఆరు గంటల ప్రాంతంలో జేసీబీ ద్వారా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా నుంచి రైల్వే ఓవర్ బ్రిడ్జి ఇరువైపులా రోడ్డు విస్తరణ పనులు చేపట్టడానికి మార్కింగ్ చేశారు. ఇటీవల తెలంగాణ తల్లి చౌరస్తాలోని రోడ్డుకు సమీపంలో అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. ఈ క్రమంలోనే పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లుకు సంబంధించిన క్వార్టర్స్ ప్రహరీ కూల్చడం ప్రారంభించారుషయం తెలుసుకున్న పేపర్ మిల్లు జీఎం ఎంఎస్ గిరి ఘటనా స్థలానికి చేరుకొని కూల్చివేతను అడ్డుకునే ప్రయత్నం చేయగా, కాసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. మిల్లుకు చెందిన సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు పనులు అడ్డుకోవడానికి ప్రయత్నించగా మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక యువకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇరుకైన రోడ్డుతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, పేపర్ మిల్లుకు చెందిన వాహనాలు అధిక లోడ్‌తో వస్తుంటాయని, రోడ్డు దాటే పరిస్థితి లేదని, ఇరుకు రోడ్డుతో ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని వాదించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను సముదాయించారు. రోడ్డు విస్తరణ పనుల్లో ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో వాహనదారులు ట్రాఫిక్‌తో ఇబ్బందులుపడ్డారు.

# పాత కక్షలతోనే హత్య




- వివరాలు వెల్లడించిన డీఎస్పీ
- ఆరుగురు నిందితుల అరెస్ట్

కల్వకుర్తి, ఏప్రిల్ 7 : నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రం సమీపంలో సంచలనం సృష్టించిన రుద్రాక్షల మహేశ్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. మంగళవారం కల్వకుర్తి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకట్‌రెడ్డి హత్య కేసు వివరాలను వెల్లడించారు. భూమి, ఆస్తి, పందుల పెంపకం వంటి అంశాలు మహేశ్ హత్యకు కారణమని డీఎస్పీ చెప్పారు. ఈ నెల 3వ తేదీ రాత్రి వెల్దండ మండలం పోతేపల్లి దారిలో టిప్పర్. కారు ఢీ కొన్న ఘటనలో రుదాక్షల మహేశ్ అనే వ్యక్తి మృతి చెందాడు. మొదట ఈ ఘటన రోడ్డు ప్రమాదంగా కనిపించినా.. వాస్తవానికి పథకం ప్రకారం చేసిన హత్యగా తమ దర్యాప్తులో గుర్తించామని చెప్పారు.రుద్రాక్షల సాయిలు అనే వ్యక్తికి ముగ్గురు భార్యలు. మొదటి భార్య జంగమ్మకు రుద్రాక్షలు కృష్ణయ్య, మనుపాటి పెద్ద వెంకటమ్మ, చిన్న వెంకటయ్య సంతానం, మరో భార్య అంజనమ్మకు శివశంకర్, రుద్రాక్షల మహేశ్‌లు సంతానంగా ఉన్నారు. ఈ రెండు కుటుంబాల మధ్య ఆస్తి సంబంధించిన తగాదాలు ఉన్నాయి. పాత కక్షలను మనుసులో ఉంచుకున్న మనుపాటి అవినాశ్, మనుపాటి శివ, మనుపాటి పవన్, మనుపాటి వెంకటమ్మ, రుద్రాక్షల కృష్ణయ్యలు మహేశ్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించడానికి పథకం వేసిన నిందితులు ఐదుగురు టిప్పర్ డ్రైవర్ బురాన్ సహాయాన్ని తీసుకున్నారు.రూ. 2లక్షలు ఇస్తామని చెప్పి అడ్వాన్స్‌గా రూ. 1.50లక్షలు ఇచ్చారు. పథకం ప్రకారం ఈనెల 3రాత్రి మహేశ్ కారులో పోతేపల్లి వైపు వెళ్తుండగా టిప్పర్‌తో కారును ఢీకొట్టి ప్రమాదంలా సృష్టించారు. అయితే మహేశ్ బతికి ఉండడంతో నిందితులు మహేశ్‌ను రాళ్లతో కొట్టి చంపారని తమ దర్యాప్తులో వెల్లడైందని డీఎస్పీ వివరించారు. ఈ కేసులో మొత్తం ఆరుగురిని నిందితులుగా గుర్తించి.. దర్యాప్తును వేగవంతం చేశామని ఆయన తెలిపారు. అందులో భాగంగా నిఘా పెంచి కల్వకుర్తి మండలం తిమ్మరాశిపల్లి గ్రామ శివారులో ఒక పందుల దొడ్లో తలదాచుకుంటున్న నిందితులను గుర్తించి ఈనెల 7(మంగళవారం) ఉదయం అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామని డీఎస్పీ వెంకట్‌రెడ్డి చెప్పారు. వారి నుంచి కారు, టిప్పర్, ఆరు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ కేసును ఛేదించిన సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్సై కురుమూర్తి ఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

# ఎంప్లాయీస్ జేఏసీ పోరుబాట..

- సమస్యల పరిష్కారం కోసం ఐక్య కార్యాచరణ
- 206 సంఘాల టీ-ఎంప్లాయీస్ జేఏసీ నిర్ణయం
- జూన్ 2లోపు పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్



హైదరాబాద్, ఏప్రిల్ 07: రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు సర్కార్‌పై సమరశంఖం పూరించారు. జూన్ 2వ తేదీలోపు తెలంగాణ రెండో పీఆర్సీని ప్రకటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటానికి పిలు పునిచ్చారు. ఈ నెల నుంచే ఉద్యమానికి పూనుకోనున్నట్టు ప్రకటించారు. తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం మూసారాంబాగ్‌లోని రెవెన్యూ భవన్ లో నిర్వహించారు. 206 సంఘాల ప్రతినిధులు ఈ సమా వేశంలో పాల్గొని సర్కార్ తీరును నిరసించారు. పీఆర్సీని ప్రకటించకపోవడంతో ఉద్యోగులు 30 నెలలుగా నష్టపోతు న్నా రని వాపోయారు. ఇలా గతంలో ఎప్పుడూ జరగలేదని, రెండు న్నరేండ్లుగా పీఆర్సీని కోల్పోవడం అత్యంత దారుణమని పేర్కొ న్నారు.పీఆర్సీ కమిటీ గడువు ముగిసినా పొడగిస్తూ ఉద్యోగులను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తున్నదని మండిపడ్డారు. పీఆర్సీ ప్రకటించకపోతే జూన్ తర్వాత సర్కారుర్‌కు ఉద్యోగుల తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. ముందుగా 17న మధ్యాహ్న భోజన సమయంలో నిరసనలకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తం గా మండల, జిల్లా కేంద్రాల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలు పాలని సూచించారు. ఆ తర్వాత మే 5న జిల్లా కేంద్రాల్లో సామూహిక నిరాహారదీక్షలకు దిగుతామని జేఏసీ తెలిపిం ది. ఈ రెండు దశల పోరాటం తర్వాత సర్కార్ దిగిరాకుంటే మే 14న జేఏసీ సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని నేతలు ప్రకటించారు. రాష్ట్రంలోని ఐఏఎస్ అధికారులు తమ ప్రవర్తన మార్చుకోవాలని జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు హెచ్చరించారు. సీనియర్ ఐఏఎస్‌లు బాగానే పనిచేస్తున్నారని.. కానీ కొందరు ఐఏఎస్ అధికారుల ప్రవర్తన బాగాలేదని ఆరో పించారు. వారు చిరుద్యోగులపై దండయాత్ర చేయడమేంటని ప్రశ్నించారు. ప్రత్యేకించి జనగామ కలెక్టర్ వైఖరి మార్చుకో వాలని సూచించారు. లేకపోతే ఆయా ఐఏఎస్‌లు లక్ష్యంగా జేఏసీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. సర్వీస్ తక్కువుండి.. అవగాహనారాహిత్యంతో ఐఏఎస్‌లు 30 ఏండ్లు పనిచేసిన ఉద్యోగులను ఇబ్బందిపెడుతున్నారని మండిపడ్డారు. సీఎం, డిప్యూటీసీఎం, మంత్రులు ఆదేశాలిచ్చినా కొందరు అధికారులు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సదరు ఐఏఎస్‌లపై ప్రభుత్వం విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల జేఏసీ సమావేశంలో కొందరు నేతలు.ఉత్తుత్తి మీటింగ్‌లతో ఒరిగేదేంలేదు.. ఉద్యమించాల్సిందేనని పట్టుబట్టినట్టు సమా చారం. కొందరు ఉపాధ్యాయ సంఘాలు, టీఎన్జీవో సంఘం నేతలు యుద్ధం చేయాల్సిందే.. ఉద్యమించాల్సిందేనని స్పష్టంచేసినట్టు సమాచారం.

balagamtv100@gmail.com

# తమిళనాడులో మొదటిరోజు టాప్ కలెక్షన్లు ఈ హీరోలవే



ఒకప్పుడు తమిళ సినిమా అంటే సూపర్ స్టార్ రజనీకాంత్ పేరు మాత్రమే వినిపించేది. ఆయన సినిమా వస్తోందంటే బాక్సాఫీస్ వద్ద ఊహకందని 'రాంపేజ్' ఉండేది. కాలక్రమేణా మారుతున్న ట్రెండ్‌లో తమిళ మార్కెట్‌ను సింగిల్ హ్యాండ్‌తో దళపతి విజయ్ ఏలుతున్నారు. ప్రస్తుతం ఆయన చివరి సినిమా జననాయగన్ విడుదలకు అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఇదే ఆయన చివరి సినిమా. టీవీకే పేరుతో పార్టీ పెట్టి రాజకీయాల్లోకి దిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపడుతున్నారు. సినిమాల పరంగా మిగిలిన స్టార్ హీరోలు విజయ్ సాధిస్తున్న ఓపెనింగ్స్ దరిదాపుల్లోకి రాలేకపోతున్నారు. సినిమా సినిమాకి తన రేంజ్ పెంచుకుంటూ, బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి కలెక్షన్స్ సాధిస్తూ విజయ్ దూసుకుపోతున్నారు. తన సమకాలీన హీరోలు ఎంత జోరు చూపించినా, విజయ్ సృష్టించిన సాలిడ్ స్పీడ్ మరియు క్రేజ్‌ను అందుకోవడం వారికి సవాలుగా మారింది. సినిమా టాక్‌తో సంబంధం లేకుండా మొదటి రోజు కళ్లు చెదిరే వసూళ్లు రాబట్టడం దళపతికి మాత్రమే సాధ్యమవుతోంది. రేసులో అజిత్, ఇతర హీరోలున్నప్పటికీ విజయ్ తర్వాత అజిత్ కుమార్ కు తమిళనాడులో భారీ క్రేజ్ ఉంది. అయితే, విజయ్ రికార్డులను దాటే స్థాయిలో ఓపెనింగ్స్ రాబట్టడంలో అజిత్ ఇంకా వెనుకంజలోనే ఉన్నారు. తను చేస్తున్న విభిన్న ప్రయోగాలతోనే అజిత్ గౌరవప్రదమైన ఓపెనింగ్స్ సాధిస్తున్నారు. వీరిద్దరి తర్వాత మణిరత్నం 'పొన్నియన్ సెల్వన్' వంటి భారీ మల్టీస్టారర్ చిత్రాలు మాత్రమే ఈ జాబితాలో పోటీ పడుతున్నాయి. తమిళనాడులో విజయ్ బీస్ట్ , రెండో స్థానంలో లియో, మూడో స్థానంలో సర్కార్, నాలుగో స్థానంలో గోట్, 5వ స్థానంలో వలిమై, ఆరో స్థానంలో కూలీ, ఏడో స్థానంలో గుడ్ బ్యాడ్ అగ్లీ, 8వ స్థానంలో పొన్ని యన్ సెల్వన్, 9వ స్థానంలో బిగిల్, 10వ స్థానంలో విడాయుమర్చి సినిమాలు నిలిచాయి. విజయ్ తర్వాత ఇప్పుడు అజిత్ అగ్రహీరోగా అవతరించాడు. సినిమాల్లోకి విజయ్ తిరిగి రాడు కాబట్టి కొన్ని సంవత్సరాలు విజయ్ ఆధిపత్యం కొనసాగే అవకాశం కనపడుతోంది.

# అడివి శేష్ కామెంట్లతో రగులుతున్న టాలీవుడ్ ఆ అహంకార హీరో ఎవరు?



ప్రముఖ నటుడు అడివి శేష్ చేసిన కామెంట్లు ఇప్పుడు టాలీవుడ్ యువ హీరో మధ్య పెను తుఫానును రేపుతున్నాయి. సుమారు మూడేళ్ల విరామం తర్వాత 'డెకాయిట్' సినిమాతో ఈ వారాంతంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న అడివి శేష్.. సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన కొన్ని కామెంట్లు ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. ఓ స్టార్ హోదా ఉన్న యువ హీరో తనను తక్కువ చేసి మాట్లాడారని అడివి శేష్ చేసిన ఆరోపణలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఆ యువ హీరో ఎవరు? వివారాల్లోకి వెళ్తే.. ఓ నిర్మాత పుట్టినరోజు వేడుకలో తానొక యువ హీరోను కలిశానని, అప్పుడు ఆ హీరో తనతో వ్యంగ్యంగా మాట్లాడుతూ.. "శేష్, నువ్వు కూడా నా సినిమా అంత పెద్ద సినిమానే చూస్తున్నావుగా!" అని అన్నాడని అడివి శేష్ చెప్పుకొచ్చాడు. తనను కించపరిచేలా ఆ హీరో అలా మాట్లాడటం తనకు బాధ కలిగించిందని అడివి శేష్ చెప్పుకొచ్చాడు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ నెట్టింట వైరల్ కావడంతో నెటిజన్లు ఆ హీరో ఎవరై ఉంటారా అని ఊహించుకోవడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో విజయ్ దేవరకొండ, నాని, నిఖిల్ సిద్ధార్థ్, తేజ సజ్జా, విశ్వక్ సేన్, నితిన్ వంటి హీరోల పేర్లను సోషల్ మీడియాలో ట్యాగ్ చేస్తూ రకరకాల కామెంట్లు చేస్తున్నారు. వారిలో ఒకరు అహంకారంతో ఈ మాటలు అని ఉంటారని నెటిజన్లు ఊహిస్తుండటంతో అనవసరంగా ఆ హీరోలపై నెగిటివిటీ పెరుగుతోంది. ఈ పరిణామం పట్ల టాలీవుడ్‌లోని ఓ యువ హీరో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. స్పందించిన యువహీరో సదరు హీరో ఈ విషయంపై స్పందిస్తూ.. "ఈ వివాదంతో నాకు ఎలాంటి సంబంధం లేకపోయినా, సోషల్ మీడియాలో నా పేరును లాగడం చాలా బాధ కలిగిస్తోంది. అడివి శేష్ చేసిన కామెంట్స్ ఇతర యువ హీరోలపై అనవసరమైన నెగిటివిటీని సృష్టించాయి. దీనివల్ల మాకు సంబంధం లేని నష్టాన్ని మేము ఎదుర్కోవాల్సి వస్తోంది" అని ఆ యువహీరో వాపోయారు. అడివి శేష్‌ను క్లారిఫికేషన్ ఎందుకు అడగలేదని ప్రశ్నించగా.. "జరగాల్సిన నష్టం ఇప్పటికే జరిగిపోయింది. ఇప్పుడు మాట్లాడి ప్రయోజనం ఏముంది? సంబంధం లేని విషయాల్లో తలదూర్చుడం నాకు ఇష్టం లేదు" అని అడివి శేష్ సమాధానమిచ్చాడు. మొత్తానికి 'డెకాయిట్'చిత్రం విడుదలకు ముందు అడివి శేష్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు టాలీవుడ్‌లో కొత్త చర్చకు దారితీశాయి. ఒకరిపై ఒకరు ట్రోల్స్ చేసుకోవడానికి ఇది నెటిజన్లకు ఆయుధంగా మారింది. సినిమా ప్రమోషన్ల కోసం చేసినా లేదా నిజంగా బాధపడి చేసినా, ఈ కామెంట్స్ ఇప్పుడు తోటి హీరోలను ఇరకాటంలో పడేశాయన్నది వాస్తవం.

# తెలుగులో తొలి సైకలాజికల్ గ్రిప్పింగ్ థ్రిల్లర్- ఫస్ట్ లుక్




తెలుగు తెరపై తొలి సైకలాజికల్ థ్రిల్లర్ రాబోతోంది. దీని ఫస్ట్ లుక్ విడుదలైంది.. ఆకట్టుకుంది. దర్శకుడు మరెవరో కాదు. గతంలో ఉప్పెన, విరూపాక్ష, థండేల్ చిత్రాలకు అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించిన షామ్‌దత్. తాజాగా డోంట్ స్లీప్ అనే వినూత్న సైకలాజికల్ థ్రిల్లర్‌తో తెలుగు దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. చౌర్య పాఠంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఇంద్ర రామ్ ఇందులో ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. డోంట్ స్లీప్ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విజయ్ సేతుపతి ఆవిష్కరించారు. ఈ పోస్టర్ టోన్ ఆలోచింపజేసేదిలా కనిపించింది. పోస్టర్‌లో మంచు పర్వతాలపై భయానక ఛేజింగ్ ఇందులో చూడొచ్చు. ఇంద్ర రామ్ కళ్లు మూసుకుని, తలకు బ్యాండేజీతో ఉండగా, రవీంద్ర విజయ్ చేతిలో గన్‌తో వెంబడిస్తున్నాడు. ఈ దృశ్యం విచ్ఛిన్నమైన జ్ఞాపకాలు, భయం, వాస్తవం-భ్రమ మధ్య గందరగోళానికి అద్దం పట్టింది. కళ్లు మూసుకుంటే ఇటువంటి జ్ఞాపకాలు హీరో పాత్రధారిని వెంటాడుతాయనిపించేలా పోస్టర్ రూపుదిద్దుకుంది. వీ చూడామణి, వీ డ్రీమ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ థ్రిల్లర్ నిర్మితమవుతోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్ కూడా షామ్ దత్తే. దర్శకుడే కెమెరామెన్ కావడంతో డోంట్ స్లీప్ ఉత్కంఠభరిత, అద్భుతమైన దృశ్యాలతో కూడిన ఈ చిత్రంగా తెరకెక్కే అవకాశాలు లేకపోలేదు. సినిమాటోగ్రాఫర్ గా అపారమైన అనుభవం ఉంది షామ్ దత్ కు. 2004లో ప్రేమాయనమః‌తో సినిమాటోగ్రాఫర్ గా వెండితెరకు పరిచయం అయ్యాడు. ఉత్తమ విలన్, విశ్వరూపం 2 మల్టీ లింగ్వల్ ఫిల్మ్ కు కెమెరా హ్యాండిల్ చేశాడు. శ్రీదేవి సోడా సెంటర్, రంగరంగా వైభవంగా, మ్యాడ్ స్క్వేర్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. 'పుష్ప: ది రైజ్' ఫేమ్ మోనిక రామకృష్ణ ప్రొడక్షన్ డిజైన్ గా వ్యవహరిస్తోన్నారు. గోకుల్ హర్షన్ సంగీతం అందిస్తున్నాడు. ఈయన ప్రస్తుతం బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో మరో ప్రాజెక్ట్‌కు కూడా స్వరాలు సమకూరుస్తున్నాడు. ఆర్డీఎక్స్, దుల్కర్ సల్మాన్ నటించిన ఐ యామ్ గేమ్ చిత్రాలకు పని చేసిన సజీర్, లూనా ఈ చిత్ర కథను అందించారు.

# ఇండస్ట్రీలో తీవ్ర విషాదం..



## ప్రముఖ నటి సూసైడ్ ..


## బర్త్ డే కు 6 రోజుల ముందే..

ప్రముఖ బుల్లితెర నటి సుభాషిణి (36) ఆత్మహత్య చేసుకున్నారు. చెన్నైలోని తన నివాసంలో బలవన్మరణానికి పాల్పడ్డారు. వీడియో కాల్ లో భర్తతో వాగ్వాదం అనంతరం మనస్థాపానికి గురైన సుభాషిణి సూసైడ్ చేసుకున్నట్లు సమాచారం. ఇక సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నటి సుభాషిణి మృతితో తమిళ ఇండస్ట్రీలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె ఆత్మకు శాంతి కలగాలని పలువురు సెలబ్రిటీలు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. ఇండస్ట్రీలో షాకింగ్ ఘటన జరిగింది. ప్రముఖ బుల్లితెర నటి సుభాషిణి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మరో ఆరు రోజుల్లో ఆమె పుట్టినరోజు ఉన్న నేపథ్యంలో ఆమె ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. అయితే కుటుంబ కలహాల నేపథ్యంలో వీడియో కాల్ లో భర్తతో వాగ్వాదం అనంతరం మనస్థాపానికి గురై బలవన్మరణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ మేరకు సుభాషిణి తన నివాసంలోని ప్రైవేట్ అపార్ట్ మెంట్ లో ఉరివేసుకుని మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇక శ్రీలంకకు చెందిన సుభాషిణి, తన భర్త పిప్పిన్ తో కలిసి బెంగళూరులో నివసిస్తున్నారు. అయితే షూటింగ్‌ల నిమిత్తం చెన్నైలోని పోరూరులో ఒంటరిగా ఉంటూ టీవీ సీరియల్స్, సినిమాల్లో నటన కొనసాగిస్తున్నారు సుభాషిణి. 'కయల్' అనే టీవీ సీరియల్ ద్వారా మంచి గుర్తింపు పొందారు సుభాషిణి. సోషల్ మీడియాలో కూడా చురుకుగా ఉండేవారు. తన నటనతో ఇన్ స్టాగ్రామ్ లో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నారు సుభాషిణి. అయితే కుటుంబ కలహాల నేపథ్యంలో అనూహ్యంగా ఆమె ఆత్మహత్య చేసుకోవడంతో సినీ పరిశ్రమతో పాటు అభిమానుల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

# 'జై హనుమాన్'పై భారీ అంచనాలు..

## సీక్వెల్‌కు టెక్నికల్ టీంని అప్‌గ్రేడ్ చేస్తున్న ప్రశాంత్ వర్మ

చిన్న చిత్రంగా ప్రారంభమై పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన హనుమాన్‌కి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న జై హనుమాన్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్‌ను మరింత ప్రతిష్టాత్మకంగా రూపొందించేందుకు పనులను వేగవంతం చేశారు. 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'లో కీలక భాగంగా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఫిబ్రవరిలో కర్ణాటకలోని అంజనాద్రి బెట్ట వద్ద ఈ సినిమా ప్రారంభ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం చిత్రీకరణ సైలెంట్‌గా, పక్కా ప్రణాళికతో కొనసాగుతోంది. శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన వాగ్దానం చుట్టూ తిరిగే కథతో ఈ సినిమా ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లనుంది.ఈ సీక్వెల్‌కు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది రిషబ్ శెట్టి హనుమంతుడి పాత్రలో కనిపించడం. ఇప్పటికే ఆయన ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. అలాగే రానా దగ్గుబాటి కీలక పాత్రలో నటిస్తున్నారని సమాచారం. మొదటి భాగంలో హీరోగా మెప్పించిన తేజ సజ్జా ఈ సీక్వెల్‌లోనూ కొనసాగనున్నారు. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇక టెక్నికల్ టీమ్‌లో జరిగిన మార్పులు కూడా ఆసక్తిని పెంచుతున్నాయి. 'హనుమాన్'కు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన శివేంద్ర దాశరథి స్థానంలో ఈ సీక్వెల్ కోసం నిమిష్ రవి బాధ్యతలు చేపట్టారు. ఇటీవల 'లక్కీ భాస్కర్' చిత్రంతో తన ప్రతిభను చాటుకున్న ఆయన, ఈ ప్రాజెక్ట్‌కు కొత్త విజువల్ ట్రీట్ ఇవ్వనున్నారని భావిస్తున్నారు. అలాగే సంగీతం విషయంలో కూడా పెద్ద మార్పు చోటుచేసుకుంది.మొదటి భాగానికి గౌర హరి సంగీతం అందించగా, ఈసారి ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం. ఎం. కీరవాణి రంగంలోకి దిగారు. ఆయన సంగీతం ఈ చిత్రాన్ని మరో స్థాయికి తీసుకెళ్తుందని యూనిట్ నమ్మకంగా ఉంది.2024 సంక్రాంతి సందర్భంగా విడుదలైన 'హనుమాన్' చిత్రం రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. చిన్న చిత్రంగా ప్రారంభమై దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ సినిమా, తెలుగు సినిమా సత్తాను ప్రపంచానికి చాటిచెప్పింది. అదే స్థాయిలో, అంతకంటే పెద్దగా 'జై హనుమాన్'ను తెరకెక్కించేందుకు దర్శకుడు ప్రశాంత్ వర్మ భారీ



ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.తెలుగు సహా హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రం పాన్ ఇండియా మార్కెట్‌ను టార్గెట్ చేస్తోంది.

# కమల్‌హాసన్ కూడా చేయని పాత్ర

'నటులందరికీ కొలమానం కమల్‌హాసన్. ప్రపంచ సినీచరిత్రలో ఆయన చేసినన్ని వైవిధ్యమైన పాత్రలు ఎవరూ చేయలేదు.. చేయబోరు. అయితే.. 'గాయపడ్డ సింహం'లో నేను పోషించిన 'ధర్మ' తరహా పాత్ర ఆయనక్కూడా రాలేదు. ఆయన కూడా చేయలేదు. ఇది నాకు మాత్రమే దక్కిన అదృష్టం. ఈ పాత్రలో చాలా వేరియేషన్స్ ఉంటాయి. ఇది నా కెరీర్‌లోనే గుర్తుండిపోయే పాత్ర. కశ్యప్ తప్పకుండా ఇన్నోవేటివ్ డైరెక్టర్ అవుతాడు. పవన్ సాధినేని భుజాలపై ఈ సినిమాను మోశాడు. ఇది డైరెక్టర్స్ సినిమా. తప్పకుండా అందరికీ నచ్చుతుంది' అని జేడీ చక్రవర్తి అన్నారు. తరుణ్‌భాస్కర్ హీరోగా రూపొందుతున్న యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ 'గాయపడ్డ సింహం'.జేడీ చక్రవర్తి కీలక పాత్ర పోషిస్తున్నారు. కశ్యప్ శ్రీనివాస్ దర్శకుడు. చక్రవర్తి మంతిన, భానుకిరణ్ ప్రతాప, విజయ్‌కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సాల్ నిర్మాతలు. పవన్ సాధినేని సమర్పకుడు. మే 1న సినిమా రిలీజ్ కానుంది. జేడీ చక్రవర్తి పోషిస్తున్న ధర్మ పాత్రను పరిచయం చేస్తూ రూపొందించిన గ్లింప్స్‌ని సోమవారం హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో జేడీ చక్రవర్తి మాట్లాడారు. ఇందులో జేడీ చక్రవర్తి మాఫియా డాన్‌గా నటిస్తున్నట్టు గ్లింప్స్ చెబుతున్నది. మాఫియా డాన్ ధర్మ చేసే ఆయుధాల అక్రమ రవాణా, డ్రగ్స్ తదితర యాక్టివిటీస్‌ని ఈ గ్లింప్స్‌లో చూడొచ్చు. జేడీ చక్రవర్తి స్క్రీన్‌ప్రెజెన్స్, 'బ్రూటల్ ధర్మ'గా ఆయన మేకోవర్ ఆకర్షణీయంగా ఉంది. ఇంకా ఈ కార్యక్రమంలో పవన్ సాదినేని, డైరెక్టర్ కశ్యప్, నిర్మాత




భాను కిరణ్ ప్రతాప కూడా మాట్లాడారు.



# ఇద్దరమ్మాయిల విజయమిది!

'ఐపీఎల్ సీజన్‌లోనూ 'రాకాస' సినిమాకు ఆదరణ దక్కడం చాలా గొప్ప విషయం. మంచి కామెడీ ఉంటే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారు. నేను ఈ సినిమాలోని కొన్ని ఎపిసోడ్స్ చూసి పగలబడి నవ్వాను. ఈ సినిమా దర్శకత్వం, నిర్మాణ బాధ్యతల్ని ఇద్దరు అమ్మాయిలు తీసుకొని బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టారంటే వారిద్దరికీ హ్యాట్సాఫ్' అన్నారు అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి. ఆదివారం జరిగిన 'రాకాస' బ్లాక్‌బస్టర్ ఈవెంట్‌కి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలందజేశారు. సంగీత్ శోభన్, నయన్‌సారిక జంటగా నటించిన 'రాకాస' చిత్రానికి మానసశర్మ దర్శకురాలు. నిహారిక కొణిదెల నిర్మాత. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. క్లీన్ ఫ్యామిలీ మూవీగా అందరినీ ఆకట్టుకుంటున్నదని, సమ్మర్‌లో మంచి సక్సెస్ సాధించడం ఆనందంగా ఉందని నిహారిక కొణిదెల చెప్పింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.